క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోదీ పాలన



ఆర్మూర్‌టౌన్: అవినీతికి తావులేకుండ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ పాలన సాగుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి కలిగోట గంగాధర్ అన్నారు. పట్టణంలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తలు సైనికులుగా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. మోదీ పాలనతో ప్రపంచంలోనే భారతదేశానికి ప్రముఖ స్థానం లభించింది అన్నారు. అనంతరం పలు వార్డులలో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. నాయకులు ద్యాగ ఉదయ్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి



ఆర్మూర్‌టౌన్: త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ టీచర్లకు ఓటు హక్కు కల్పించాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వెంకటరమణ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆర్మూర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్జీటీల ప్రాథమిక పాఠశాలల సమస్యల సాధన కోసం మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలోనే ఓటు హక్కు సాధించుకుంటామన్నారు. నవంబర్ 3న జరిగే ఎస్జీటీయూ జిల్లాస్థాయి కార్యావర్గ సమావేశానికి అన్ని మండలాల ఎస్జీటీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నాయకులు గంగాప్రసాద్, మోహన్, మధు, ప్రవీణ్, శ్రీనివాస్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు పాదయాత్ర



రుద్రూర్: మండల కేంద్రం నుంచి ఐదుగురు, పోతంగల్ మండల కేంద్రం నుంచి ఇద్దరు అయ్యప్ప మాలధారణ స్వాములు ఆదివారం కాలినడకన శబరిమల పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. వీరితో పాటు గ్రామస్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ గ్రామ పొలిమేర వరకు వచ్చి సాగనంపారు. ఈసందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. శబరిమల పుణ్యక్షేత్రానికి సుమారు 1400 కిలోమీటర్ల పాదయాత్ర 41రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతిరోజు 30నుంచి 40కిలోమీటర్ల వరకు నడుస్తామన్నారు. బాన్సువాడ గురు వినయ్ స్వామి (గురుస్వామి) ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగుందని వివరించారు. స్వాములు ప్రసూన్ కుమార్ రెడ్డి, రాజు, గాండ్ల సుబాష్, జువ్వల శ్రావణ్, భూపతి తదితరులు ఉన్నారు.

నకిలీ నోట్ల వదంతులు..!



వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ గ్రామ శివారులో నకిలీ నోట్లు అంటూ పుకార్లు వినిపించాయి. గ్రామ శివారులోని 63వ నంబరు జాతీయ రహదారి పక్కన ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు పిల్లలు ఆడుకునేరూ.100, 500 నోట్లు పారేశారు. ఆ నోట్లను కొందరు ఏరుకోగా, వాటిని నకిలీనోట్లుగా భావించి, పలువురు రోడ్డుపక్కన నకిలీ నోట్లు పారవేసినట్లు ప్రచారం జరిగింది. ఆ నోట్లపై చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని రాసి ఉన్నప్పటికీ నకిలీనోట్లుగా ప్రచారం చేయడం గమనార్హం. వీటిపై వేల్పూర్ పోలీసులు ఆరా తీసి చిన్నపిల్లలు ఆడుకునే నోట్లుగా గుర్తించారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



సిరికొండ: మండలంలో పలువురు పోగొట్టుకున్న ఫోన్లను పోలీసులు రికవరీ చేసి, బాధితులకు ఆదివారం అందజేశారు. మండలంలోని రావుట్ల గ్రామానికి చెందిన బాజన్నగారి అశోక్, తాళ్లరామడుగు ఒడ్డెర కాలనీకి చెందిన రమేష్, గడ్కోల్ గ్రామానికి చెందిన శరత్‌బాబు తమ ఫోన్లను గతంలో పోగొట్టుకున్నారు. వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు విచారణ చేపట్టారు. ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు అందజేశారు. ఎస్సై ఎల్ రామ్, కానిస్టేబుల్ రాకేష్ ఉన్నారు.

పరిశ్రమలతో ప్రజల అవస్థలు

- రోగాల బారిన పడుతున్న కాలూరు, ఖానాపూర్ వాసులు
- పట్టించుకోని అధికారులు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలూరు గ్రామస్తులు (ఫైల్)



కాలూరు, ఖానాపూర్ శివారులో పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థాలు

నిజామాబాద్ రూరల్ : పరిశ్రమలతో ఆ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గాలి, నీరు కలుషితమై రోగాల బారిన పడుతున్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలూరు, ఖానాపూర్ పరిధిలో దాదాపు 60 రైస్‌మిల్లులు, ఇతర పరిశ్రమలు ఉన్నాయి. ఆయా పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, వాయువులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వీటి వ్యర్థాలు గ్రామాల్లోని పొలాల్లో కలవడంతో పంటలు పండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా దుమ్ము దూళితో ఇబ్బందులు పడుతున్నారు. ఆయా మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు సైతం దుమ్ముతో ప్రమాదాల బారిన పడుతున్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతి

పరిశ్రమల వ్యర్థాలతో తమ భూములు పాడవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మందమకరందును కలిసి వినతిపత్రం అందజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి తమ పరిస్థితిని చూడాలని కోరారు. దీనికి కమిషనర్ స్పందించి సోమవారం కాలూరు, ఖానాపూర్ పరిధిలో ఉన్న పరిశ్రమలను, వాటి ద్వారా వెలువడే వ్యర్థాలను పరిశీలిస్తానని చెప్పారు. అధికారులు స్పందించి రైస్‌మిల్, పరిశ్రమల వ్యర్థాలు రానివ్వకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మా సమస్య పరిష్కరించాలి

రైస్‌మిల్లర్లు, పరిశ్రమల యజమానులు ఇష్టారీతిగా ప్రవర్తిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదు. కలుషిత నీటితో వ్యవసాయ భూములు పాడవుతుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు సమస్యను పరిష్కరించాలి.

– అగ్గు నారాయణ, వీడీసీ అధ్యక్షుడు, కాలూరు

ఇళ్లలోకి వస్తున్న దుమ్ము

పరిశ్రమల వ్యర్థాలు ఆయా గ్రామాల్లోని పొలాల్లోకి వస్తున్నాయి. అలాగే రైస్‌మిల్లుల నుంచి వెలువడే దుమ్మూ ఇళ్లలోకి వస్తోంది. వడ్ల పొట్టు వాహనదారుల కళ్లలో పడుతోంది. దుమ్ము పడుతుండటంతో ఇంటి బయట ఉన్న అరుగులను నిత్యం రెండు మూడు సార్లు శుభ్రం చేసుకోవాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. దుమ్ముతో శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయని భయపడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇందూరు జిల్లా క్రీడాకారులకు పుట్టినిల్లు



ఆకాంక్షను అభినందిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: ఇందూరు జిల్లా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లు అని, క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించడంలో తనవంతు కృషి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ ఉషూ టోర్నమెంట్ సబ్ జూనియర్, జూనియర్ కేటగిరీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆకాంక్ష యాదవ్, ఫారియా ఖాన్, సాయి దీక్షిత్ వెండి, కాంస్య పతకాలు సాధించారు. ఈసందర్భంగా ఆదివారం నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన క్రీడాకారులను అభినందించారు. కోచ్ అబ్దుల్ ఒమర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఇందూర్ జిల్లా అంటేనే క్రీడలకు అడ్డా అని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిన యెండల సౌందర్య, నిఖత్ జరీనా, ఆనంద్ లాంటి వాళ్ల ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిందని గుర్తుచేశారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలతో మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సిరికొండ: మండలంలోని తాటిపల్లి, చీమన్‌పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు వచ్చాయని తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతకుంట రామస్వామి, రాజేందర్, నాగాపురం సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కులాస్‌పూర్‌లో వైద్యశిబిరం



మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ గ్రామంలో ఆదివారం శ్రీ సిగ్మా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300ల మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆస్పత్రి చైర్మన్ గడీల రాములు, వీడీసీ చైర్మన్ నారాయణరెడ్డి, గ్రామస్తులు సాయిలు, జనార్దన్‌రెడ్డి, నాగరాజు గౌడ్, వైద్యులు దిలీప్, చక్రవర్తి, వెన్నెల, పారాసు జైన్, నర్సింగ్ సూపరింటెండెంట్ లిల్లీ, మాధవ్, రవి, శ్రీధర్, సామ్రాట్ పాల్గొన్నారు.

102 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జక్రాన్‌పల్లి: గర్భిణులు, బాలింతలు 102 వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వాహన ప్రోగ్రాం మేనేజర్ మధుకుమార్, ఈఎంఈ శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం సాక్షితో వారు మాట్లాడారు. 'అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో' అనే నినాదంతో 102 వాహనాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. నెలలో 400 మంది గర్భిణులకు సేవలందిస్తారని తెలిపారు. 102 సేవలు గర్భిణులు, బాలింతలకు వరంగా మారిందన్నారు. వాహనంలో ఉచితంగా సేవలు అందజేస్తున్నారని తెలిపారు. ఉత్తమ సేవలందిస్తున్న జిల్లా పైలెట్ నవీన్‌ను అభినందించారు.

పొలాలకు ఎరువులు తీసుకెళ్లేదెలా?

- బర్ధిపూర్ శివారులో 300 ఎకరాల పంట పొలాలు
- సరైన దారిలేక ట్రాక్టర్లు, ఎరువులు తీసుకెళ్లడంలో అన్నదాతల ఇబ్బందులు



బర్ధిపూర్‌లో పొలాలకు వెళ్లే ఇరుకు రోడ్డు

నిజామాబాద్ రూరల్: డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో బర్సాలకు(కాసుబాగులకు) వెళ్లే రోడ్డు సంవత్సరాల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ దారిగుండా దాదాపు 300ల ఎకరాల పంటపొలాలు ఉన్నాయి. కానీ ఇరుకుగా ఉన్న ఈ మట్టిరోడ్డుపై ట్రాక్టర్లు, ఎరువులు, వ్యవసాయ సామగ్రి తీసుకెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసినపుడు రోడ్డంతా చిత్తడిగా మారుతోంది. ఈక్రమంలో రైతులందరూ కాలినడకన ఇబ్బందులు పడుతూ పొలాలకు వెళ్లాల్సి వస్తోంది. గతంలో ఉన్న ప్రభుత్వ నాయకులైన కనీసం ఆ రోడ్డుకు ఒక ట్రాక్టర్ మొరం పోసిన దాఖలాలు లేవు. దీంతో రైతున్నలు చిన్నపాటి వర్షం పడితే చెప్పులు చేతపట్టుకొని దాదాపు మూడు కిలోమీటర్ల మేర నడుచుకుంటు వెళ్లాల్సిందే. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, రైతులు సంఘటితమై గత సంవత్సరం తమ సొంత ఖర్చులతో కాలినడక కోసం ఇటుకపోడిని పోసుకున్నారు. దారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోవడంతోపాటు, పొదల్లోని విషపూరితమైన పాములు, ఎలుగుబండ్లు, అడవిపందుల కారణంగా రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రోడ్డును బాగు చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు

నరకం అనుభవిస్తున్నాం



గ్రామంలో బర్సాల రోడ్డుతో గత కొన్నేళ్లుగా నరకాన్ని అనుభవిస్తున్నాం. మట్టిరోడ్డు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డు మార్గం వేయించాలి.

–ఈగ గంగారెడ్డి, బర్ధిపూర్

మరమ్మతులు చేపట్టాలి



బర్సాల రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. దీంతో అన్నదాతలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వరినాట్లు వేసినప్పటి నుంచి వరికోతల వరకు మట్టి రోడ్డు వెంబడి రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టా లి.

–క్యాసరం శ్రీనివాస్‌రెడ్డి, బర్ధిపూర్

కుల గణనలో చేర్చాలని వినతి



బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: మున్నూరుకాపు సామాజిక వర్గంలో ఉండి పేరు చివరన రావు, పటేల్, రెడ్డి కలిసిన వారిని మున్నూరుకాపు కుల గణనలో చేర్చాలని గంగస్థాన్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు మారుపెద్ద రమేష్ పటేల్ కోరారు. ఈమేరకు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రమేష్ పటేల్ మాట్లాడుతూ.. మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన అనేక మంది తమ పేర్లకు చివరన రావు, పటేల్, రెడ్డి అని ఉందని తెలిపారు. సాంప్రదాయంగా మున్నూరుకాపు వర్గంలో ఉన్నప్పటికీ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కులగణనలో రాజకీయ దురుద్దేశంతో వీరిని మున్నూరుకాపులుగా పరిగణించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వారందరినీ మున్నూరుకాపు కులగణనలో చేర్చాలని కోరారు. సంఘ ప్రతినిధులు న్యాలం రాజు, బంటు రాము, ఆకుల శ్రీనివాస్, ఎర్రం సుధీర్, మెట్టు విజయ్, నాయిని అంజయ్య పటేల్, వెంకటేశ్వర్లు పటేల్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల సామగ్రి చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

బోధన్‌రూరల్: బోధన్ డివిజన్ పరిధిలోని దొంగలు తరచూ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని సామగ్రిని చోరీ చేస్తుండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని బోధన్ ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని ఆయిల్, కాపర్ వైర్లను, ఇతర సామగ్రి చోరీ చేయడంతో విద్యుత్ శాఖకు అధిక ఆర్థిక నష్టం వాటిల్లుతుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమవడంతో రైతులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. చోరీలను అరికట్టేందుకు రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. రైతులు తమ పొలాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు, విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతులు ప్రత్యేక శ్రద్ధతో తమ పొలాల్లో నిఘా ఉంచి ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలను అరికట్టేందుకు సహకరించాలని ఆయన కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,200	వెండి(కిలో)	1,01,500
22 క్యారెట్స్	74,925		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లగ్గం(తెలుగు)-10.40,4.40 విశ్వం(తెలుగు)-1.30 7.30 వేట్టయన్(తెలుగు)-10.40
స్క్రీన్-2	వెనమ్-ది (తెలుగు-3డీ)-11.00, 1.45,7.35 వెనమ్-ది(ఇంగ్లీష్-3డీ)-4.35, 10.35
స్క్రీన్-3	వేట్టయన్ - 1.35 పొట్టేల్(తెలుగు)-4.40,10.40 దేవర-పార్ట్-1(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ తెలుగు)-11.25,2.00 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లీష్)-4.35,7.10,9.45
స్క్రీన్-2	నరుడి బ్రతుకు నటన (తెలుగు)-1.05 దేవర(పార్ట్-1)- తెలుగు=4.00 జనక అయితే గనక(తెలుగు)-7.35 విశ్వం(తెలుగు)-10.35
స్క్రీన్-3	జనక అయితే గనక (తెలుగు)- 1.20 7.30 పొట్టేల్(తెలుగు)-4.20 10.25
స్క్రీన్ -4	ఎంత పనిచేస్తావ్ చంటి -11.00 లగ్గం(తెలుగు)-1.55 7.50 సముద్రుడు(తెలుగు)-4.45 వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	పొట్టేల్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వెనమ్ (తెలుగు)

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆదివారం నగర ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాలిగం రాందాస్, ఉపాధ్యక్షులుగా అంబెం సుధాకర్, పెందారి సుధాకర్, పెండారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బలరాం లక్ష్మీనారాయణ, కోశాధికారిగా జెల్లి సురేందర్, జాయింట్ కార్యదర్శిగా సువాస్ సంతోష్‌కుమార్, శ్రావణ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బండారి అంజనేయులు ఉన్నారు.

క్షత్రియ సమాజ్ అభివృద్ధికి కృషి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలోని క్షత్రియ సమాజ్ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డు ఐజీపీ విశ్వనాథ్ రవీందర్ అన్నారు. రాష్ట్రంలో క్షత్రియ కులస్తులలో పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతను రూపుమాపడానికి 'మిషన్ ఉథాన్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామ ని తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన క్షత్రియ సమాజ్ ఎన్నికల్లో ఆయన రాష్ట్ర అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను ఆర్మూర్ ప్రాంత క్షత్రియ సమాజ్ నాయకులు కలిసి సన్మానించారు. రవీందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్షత్రియ సమాజ్‌ల వివరాలను సేకరిస్తున్నామన్నారు. సమాజ్ ప్రతినిధులు కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, నాగూరావు నామాజీ, టంక్ విష్ణు, దినేష్, రెడ్డి ప్రకాష్, గంగామోహన్ తదితరులు ఉన్నారు.

బాపురెడ్డి భౌతిక కాయానికి నివాళి



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : నగరంలోని ప్రముఖ వైద్యుడు బాపురెడ్డి ఆదివారం అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందాడు. దీంతో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హైదరాబాద్‌లోని కొంపల్లిలోగల బాపురెడ్డి నివాసానికి వెళ్లా డు. బాపురెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి, నివాళ్లు అర్పించారు. తనకు అత్యంత సన్నిహితుడైన బాపురెడ్డి అకాల మరణం తనను బాధించిందని ఎ మ్మెల్యే తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. వైద్యులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

బాపురెడ్డి మృతిపై సంతాపం

నిజామాబాద్ రూరల్: నగరంలోని ప్రముఖ వైద్యుడు జాల బాపురెడ్డి (75) ఆదివారం అనారోగ్యంతో హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఈ నేపథ్యంలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. బాపురెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు కోరారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899